
Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

http://Epepar.telanganaveena.com | బుధవారం జూన్ 4 2025 | సంపుటి:2 | సంచి 247 | హైదరాబాద్ | పేజీలు:8 | రూ.3/-






## వర్షాకాల సన్నద్ధతపై సీఎం రేవంత్ సమీక్ష

- 24 గంటలు అందుబాటులో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్
- వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు

తెలంగాణవీణ, హైదరాబాద్,
అనుకున్న సమయానికంటే మందే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురవనున్నాయంటూ ఇప్పటికే వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనుల్లో పురోగతిపై ఉన్నతాధికారులను సీఎం -మిగతా 2 లో



# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

### రైతులను దగా చేసిన ధరణి పోర్టల్

- నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు
- భూ భారతి చట్టం చరిత్రాత్మకం
- అత్యంత పారదర్శకంగా భూభారతి
- కొత్త చట్టాలపై అవగాహన సదస్సులో భట్టి



తెలంగాణవీణ, ఖమ్మం,
రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ రైతులకు మేలు చేసేలా చట్టాలురూపొందించిందని, గత బిఆర్ఎస్ మాత్రం రైతులను దగ చేసే చట్టాలను తెచ్చిందన్నారు. అందుకు ధరణి పోర్టలే నిదర్శనమన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల -మిగతా 2 లో



### రాగల రెండురోజులు

## తేలికపాటి వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

తెలంగాణవీణ, హైదరాబాద్
తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, -మిగతా 2 లో



## నేడు జాగృతి మహాధర్నా

- కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు నిరసనగా ధర్నా

తెలంగాణవీణ, హైదరాబాద్,
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ -మిగతా 2 లో



## రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు కీలక అంశాల పై చర్చించే అవకాశం
- ఉద్యోగుల సమస్యలపై కీలక నిర్ణయం
- సచివాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు స్టార్ట్

తెలంగాణవీణ, హైదరాబాద్,
తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదిక కానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ -మిగతా 2 లో

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతం కాదు




- దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణవీణ, హైదరాబాద్,
గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. -మిగతా 2 లో

## నటుడు కమలహాసన్ పై హైకోర్టు ఆగ్రహం

- మీరేమైనా చరిత్రకారులు అనుకుంటున్నారా?
- ప్రజల మనోభావాలు దెబ్బతీసే హక్కు మీకెక్కడిది
- క్షమాపణలు చెప్పలేని వారు..చిత్రం ఆపొద్దని అగడమేంటి?



తెలంగాణవీణ, బెంగళూరు,-
క్షమాపణలు చెబితే సమస్య సమసిపోయే దానికి ఎందుకీ పట్టుదల అంటూ నటుడు కమలహాసన్‌పై కర్నాటక హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణలు చెప్పనప్పుడు వ్యాఖ్యలు ఎందుకు చేయాలని కూడా ప్రశ్నించింది. ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి మీరేమైనా చరిత్రకారులా అని నిలదీసింది. 'థగ్ లైఫ్' విడుదలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కేఎఫ్‌సీసీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, మంగళవారం దీన్ని విచారించిన హైకోర్టు కమల్ హాసన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎంత పెద్ద -మిగతా 2 లో

### అమెరికాలో ఇబ్బంది

# పడితే చెప్పండి

### వారికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుంది



- అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం
- అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే
- మంచి మార్పు దిశగా విద్యార్థులు కృషి చేయాలి
- డల్లాస్ పర్యటనలో విద్యార్థులతో కేటీఆర్

తెలంగాణవీణ, హైదరాబాద్
అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. -మిగతా 2 లో



## లష్కరే ముసుగుకు చైనా రక్షణ

- చైనా అండతోనే టిఆర్ఎఫ్ పేరు తప్పింపు
- అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్

న్యూఢిల్లీ,
జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి వెనుక ఉన్న లష్కరే తొయిబా ముసుగు సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ను చైనా కాపాడుతోందని అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్ మండిపడ్డారు. పాకిస్థాన్ ప్రభుత్వం చైనా అండతో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లోనూ, ప్రెస్‌నోట్‌లోను -మిగతా 2 లో

# రైతులకు రక్షణగా భూభారతి చట్టం

(మొదటి పేజి తరువాయి)

నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం జూన్ 2 రోజున భూ భారతి చట్టం అమల్లోకి వచ్చింది. భూ సమస్యలను లేకుండా చేసేందుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భూ భారతి చట్టం చరిత్రాత్మకం అని అన్నారు. భూ సంస్కరణలు తెచ్చింది మొదట కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. మొదటి చట్టం కాంగ్రెస్ దే.. రెండో చట్టం కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందేనని స్పష్టం చేశారు. భూ సంస్కరణల చట్టం కూడా కాంగ్రెస్ తీసుకుని వచ్చిందని తెలిపారు. 2020 లో బీఆర్ఎస్ ధరణి చట్టాన్ని తీసుకొచ్చింది. ధరణి చట్టంతోనే సమస్యలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ చట్టాలు రైతులకు మేలు చేస్తే.. బీఆర్ఎస్ చట్టాలు ప్రజలకు ఇక్కట్లను తెచ్చాయన్నారు. ధరణిలో కరెక్షన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చట్టం చేశారన్నారు. ధరణికి తాళం వేసుకుని కూర్చున్నారు..భూములు కబ్జా చేసి అక్రమాలకు పాల్పడి వాటిని మార్చకుండా చేసేందుకు ధరణికి తాళం వేసేశారు ఆనాటి పెద్దలు అని మండిపడ్డారు. అనాడు బూర్గుల రామకృష్ణ రావు గురించి ఎలా చెబుతామో నేడు పొంగులేటి గురించి కూడా అలా చెప్పుకోవాల్సి ఉంటుంది. గతంలో భూమికి పన్ను కట్టేవాళ్ళము. నేడు అది లేకుండా పోయింది. గతంలో జమాబంది వుండడం ద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పోయింది. అసైన్ మెంట్ కమిటీలు లేకపోవడం వల్ల నష్టం కూడా జరిగిందని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూసమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది. భూ సమస్యలు లేని తెలంగాణ కోస ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతుల భూ సమస్యలు తీర్చాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి ఆర్వోఆర్ యాక్ట్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. నేటి నుంచి ఈ నెల 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించదని భట్టి అన్నారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసింది. మానవీయ కోణంలో భూసమస్యలను పరిష్కరించాలని కోరింది. ప్రజల వద్దకే రెవెన్యూ అనే నినాదంతో అన్నీ రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ తో కూడిన బృందం వెళ్లనుంది. ఆయా గ్రామాల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించ నున్నారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ని ప్రకటించి ఏ రోజున ఏ గ్రామంలో సదస్సు జరుగుతుందనేది ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. భూ భారతి చట్టం ద్వారా ధరణిలో పరిష్కారం కాని సాదా బైనామా, మిస్సింగ్ సర్వే నంబర్, రైతు వివరాలల్లో తప్పులు, డిజిటల్ సిగ్నిచర్ పెండింగ్, అసైన్డ్ టు పట్టా క్లాసిఫికేషన్, ప్రోహిబిటెడ్ జాబితా మార్పు, సక్సెషన్, పెండింగ్ మ్యుటేషన్, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల మధ్య డిస్ప్యూట్ ఉన్న భూముల మార్పు, తదితర అంశాల కోసం భూ భారతి ఆర్వోఆర్ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

# అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

(మొదటి పేజి తరువాయి)

అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుంద న్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు- ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశరలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు.

## బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు.

## నటుడు కమలహాసన్ పై హైకోర్టు ఆగ్రహం

(మొదటి పేజి తరువాయి)

నటుడైనప్పటికీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఆయనకు లేదని హెచ్చరించింది. ఈ అంశంపై తీవ్రంగా స్పందించింది. అతడి వ్యాఖ్యలకు ఆధారాలను అడిగింది. 'ఒక్క క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని' వ్యాఖ్యానించింది. మీరు కమల్‌హాసన్ కావచ్చు లేదా మరెవరైనా కావచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. కన్నడ ప్రజలు మిమ్మల్ని క్షమాపణలు మాత్రమే అడిగారు. మీరు ఏ ప్రాతిపదికన ఆ ప్రకటన చేశారు? మీరు ఏమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా? ఎందుకు అలాంటి వ్యాఖ్యలు చేశారని కమల్‌హాసన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. క్షమాపణ చెప్పే ఉద్దేశం లేకపోతే, కర్ణాటకలో సినిమా విడుదల ఎందుకని ప్రశ్నించింది. క్షమాపణ చెప్పని పక్షంలో కర్ణాటకలో సినిమాను ఎందుకు ప్రదర్శించాలనుకుంటున్నారు? వదిలేసేయండి. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ హద్దులు దాటి, ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు కదా. మీరు క్షమాపణ చెబితే ఏ సమస్యా ఉండదు. మీ సినిమాను ప్రదర్శించటం ద్వారా కర్ణాటక నుంచి కూడా మీరు రూ.కోట్లలో ఆదాయాన్ని పొందవచ్చని కోర్టు పేర్కొంది. కమల్‌హాసన్ ఉద్దేశ పూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని ఆయన తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకురాగా, 'పరిస్థితుల కారణంగా బాధితుడయ్యే వ్యక్తికీ, వాటిని సృష్టించే వ్యక్తికీ మధ్య చాలా తేడా ఉంది. ఇప్పటికే కమల్‌హాసన్ బాహాటంగా తన అభిప్రాయాన్ని ప్రకటించారు. దాన్ని మీరు ఇప్పుడు కప్పిపుచ్చలేరు. మిగిలింది క్షమాపణలు చెప్పడమే' అని కోర్టు వ్యాఖ్యానించగా, కమల్‌హాసన్ పరిస్థితిని చక్కబరిచేందుకే ప్రయత్నించినా, అది పక్కదారి పట్టిందని ఆయన తరఫు న్యాయవాది అన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ 'కావచ్చు. కానీ, కారణం ఎవరు? మీరే పరిస్థితి చేయిదాటిపోయేలా చేశారు.

# రేపు తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజి తరువాయి)

జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు- వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

### రాగల రెండురోజులు

# తేలికపాటి వర్షాలు

(మొదటి పేజి తరువాయి)

నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. అత్యధికంగా జనగామ జిల్లా వడ్లకొండలో 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# నేడు జాగృతి మహాధర్నా

(మొదటి పేజి తరువాయి)

కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.

# వర్షాకాల సన్నద్ధతపై సీఎం రేవంత్ సమీక్ష

(మొదటి పేజి తరువాయి)

రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపుల ద్వారా బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు- చేసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇక సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలనున్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్‌ఎండీఏ అధికారులతో పాటు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లష్కరే ముసుగుకు చైనా రక్షణ

(మొదటి పేజి తరువాయి)

టీఆర్‌ఎఫ్ పేరును తప్పించిందని అన్నారు. బ్రెజిల్ దౌత్యవేత్త, బ్రెజిల్ అధ్యక్షుడు ప్రధాన సలహాదారులు సెల్సో అమోరిమ్‌తో జరిపిన సమావేశంలో థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. యూఎన్ ఆంక్షల కమిటీ-కి టీ-ఆర్‌ఎఫ్‌కు సంబంధించిన సాక్ష్యాలను పలుమార్లు సమర్పించామని, ప్రతి సందర్భంలోనూ తన మిత్రదేశం పాకిస్థాన్‌కు అండగా నిలుస్తూ టీ-ఆర్‌ఎఫ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటోందని శశిథరూర్ వివరించారు. లష్కరే తొయిబా ఏర్పాటు- చేసిన టీఆర్‌ఎఫ్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజే దాడికి తామే బాధ్యులమని ప్రకటించిందని, అయితే ఇందువల్ల తలెత్తే పరిణామాల గుర్తించి పాక్‌లోని సోషల్ మీడియా హ్యాండిలర్స్ దానిని డిలీట్ చేశారని చెప్పారు. యూఎన్‌ఎస్‌సీ ప్రెస్‌మీట్‌లోనూ టీ-ఆర్‌ఎఫ్ ప్రస్తావన చేర్చాలని ఇండియా పదేపదే కోరినప్పటికీ పాకిస్థాన్ ప్రభుత్వం చైనాలోని తమ మిత్రుల అండతో ఆ పేరును తప్పించిందని,

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811




## పశ్చిమబెంగాల్‌లో కొత్తగా 41 మందికి కరోనా పాజిటివ్



**తెలంగాణవీణ, పశ్చిమబెంగాల్**
పశ్చిమబెంగాల్ లో కరోనా మహమ్మారి వేగంగా విస్తరిస్తోంది. ఆ రాష్ట్రంలో ఒక్కరోజే కొత్తగా 41 మందికి కరోనా పాజిటివ్‌గా తేలింది. అదేవిధంగా కరోనాతో చికిత్స పొందుతున్న ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. పశ్చిమబెంగాల్ ఆరోగ్య శాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. హౌరా సిటీకి చెందిన ఒక మహిళకు కరోనా సోకడంతో కోల్‌కతాలోని ఓ ఆస్పత్రిలో చేరింది. ఆమెకు కరోనాతోపాటు హృదయ, మూత్రపిండ సంబంధ అనారోగ్య సమస్యలు కూడా ఉన్నాయని, చికిత్స పొందుతూ సోమవారం రాత్రి ఆమె మరణించిందని వైద్యులు తెలిపారు. కొత్తగా నమోదైన కరోనా కేసులతో కలిపి ఆ రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 372కు చేరింది. గడిచిన 24 గంటల్లో 11 మంది కరోనా పేషెంట్‌లు ఆ మహమ్మారి బారి నుంచి కోలుకున్నారని, కొత్తగా 41 మందికి కరోనా పాజిటివ్ వచ్చిందని, ప్రస్తుతం రాష్ట్రంలో కరోనా పేషెంట్‌ల సంఖ్య 372కు పెరిగిందని పశ్చిమబెంగాల్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.

## తుర్కియేలో భారీ భూకంపం..

### ఏడుగురికి గాయాలు.. గ్రీస్‌లోనూ ప్రకంపనలు



**తెలంగాణవీణ, తుర్కియే**
తుర్కియే ను మరోసారి భారీ భూకంపం వణికించింది. మర్మారిస్ సమీపంలో మధ్యధరా సముద్రంలో ఇవాళ తెల్లవారుజామున 2:17 గంటల ప్రాంతంలో భూ ప్రకంపనలు (చోటు చేసుకున్నాయి. రిక్టర్ స్కేలుపై భూకంపం తీవ్రత 5.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఆగ్నేయ ఐరోపా దేశం గ్రీస్ దీవి సహా పలు ప్రాంతాల్లో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ భూకంపం తీవ్రత 6.2గా నమోదైనట్లు యూరోపియన్ మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ తెలిపింది. భూ అంతర్భాగంలో 68 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలకు తీవ్ర భయాందోళనకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇళ్ల నుంచి బయటికి పరుగెడుతున్న క్రమంలో ప్రాణాలు రక్షించుకోవడానికి కొంతమంది ఇళ్ల కిటికీలు, బాల్కనీల నుంచి బయటికి దూకడం వల్ల ఏడుగురు తీవ్రంగా గాయపడినట్లు అధికారులను ఊటంకిస్తూ తుర్కియే మీడియా వెల్లడించింది.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024


# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు..

## 40 మంది పాలస్తీనియన్లు మృతి



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ**
గాజా లో ఇజ్రాయెల్ మారణహోమాన్ని సృష్టిస్తోంది. గాజాలోని పలు ప్రాంతాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్‌కు వెళ్లకుండానే మధ్యప్రాచ్య పర్యటనను ముగించిన తర్వాత ఐడీఎఫ్ తమ దాడులకు మరింత తీవ్రతరం చేసింది. గాజాలోని నివాస ప్రాంతాలు, ఆసుపత్రులపై విరుచుకుపడుతోంది. గత 24 గంటల్లో గాజా అంతటా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 40 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దాదాపు 208 మంది గాయపడినట్లు పేర్కొంది.కాగా, గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం మొదలైన విషయం తెలిసిందే. ఈ గాజా పోరు మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనియన్ల సంఖ్య 50 వేలు దాటింది. ఈ యుద్ధంలో 54,510 మంది మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. సుమారు 1,24,901 మంది గాయపడినట్లు పేర్కొంది. హమాస్‌ను అంతమొందించి ఆ ఉగ్రసంస్థ చెరలో ఉన్న బందీలను విడుదల చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ సేనలు తెలిపాయి. గాజాస్ట్రిప్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ఇటీవలే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. గాజాస్ట్రిప్‌ను సంపూర్ణంగా స్వాధీనం చేసుకునే వరకు ఇజ్రాయిల్ వెనుకడుగు వేయబోదన్నారు. గాజాస్ట్రిప్ వద్ద భీకర పోరు సాగుతోందని, దాంట్లో ప్రగతి సాధిస్తున్నట్లు ఆయన చెప్పారు. గాజాస్ట్రిప్ ఏరియాను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుంటామన్నారు. విజయం సాధించాలంటే ఆ దిశగానే ప్రయత్నాలు సాగించాల్సి ఉంటుందన్నారు.

# గుండెజబ్బుల ప్రమాదం పెంచుతున్న కరోనా..!

### - చిన్నపాటి లక్షణాలు కూడా డేంజరేనంటున్న స్టడీస్..!



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ**
కరోనా మహమ్మారి 2019 సంవత్సరంలో చైనాలో వెలుగులోకి వచ్చింది. తక్కువ సమయంలోనే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. కొంతకాలంగా సైలెంట్ అయిన వైరస్.. ఇటీవల మళ్లీ విరుచుకుపడుతున్నది. మహమ్మారి వెలుగులోకి వచ్చినప్పటి నుంచి పలు అధ్యయనాలు కరోనా వైరస్ శ్వాసకోశ వ్యాధులకు కారణమైనప్పటికీ.. శరీరంలోని అనేక భాగాలపై దుష్ప్రభావం కలిగిస్తుందని తెలిపాయి. కరోనావైరస్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు నిర్వహించారు. ఇటీవలి ఓ అధ్యయనంలో కొవిడ్‌తో గుండె సంబంధిత సమస్యలతో మరణాలు వేగంగా పెరిగినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు, కార్డియాకరెస్ట్ కేసులు పెరిగాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వైరస్ వెలుగులోకి వచ్చాక గుండె సంబంధిత మరణాలు పెరిగినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మసాచుసెట్స్‌లో మరణించిన దాదాపు 1.28లక్షల మంది మరణ ధ్రువీకరణపత్రాల డేటాను పరిశోధకుల బృందం విశ్లేషించి హెచ్చరికలు జారీ చేశారు. మహమ్మారి నుంచి 2020 నుంచి 2023 మధ్య గుండె సంబంధిత మరణాల రేటు గణనీయంగా ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగంలో ప్రొఫెసర్, రీసెర్చ్ డైరెక్టర్ జాసన్ హెచ్ వాస్ఫీ మాట్లాడుతూ కరోనా ఇన్ఫెక్షన్ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేసిందని గత అధ్యయనాలు స్పష్టం చేశాయన్నారు. వైరస్ ప్రారంభం నుంచి గుండెపోటు, కార్డియాకరెస్ట్‌తో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు గుర్తించామన్నారు. మయోకార్డియల్ ఇన్ఫార్‌క్షన్‌తో ఆసుపత్రిలో చేరే వారి సంఖ్య 20-34శాతం తగ్గిందని ఆసుపత్రి డేటా చూపిస్తుందని, అయితే గుండెపోటు మరణాలు పెరిగాయని.. మహమ్మారి సమయంలో ఇతర ఆరోగ్య సేవల్లో లోపాన్ని హైలెట్ చేస్తుందని అధ్యయనాలు పేర్కొన్నాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఓ నివేదిక కోవిడ్-19 బాధిత వ్యక్తులు భవిష్యత్‌లో మూడేళ్ల తర్వాత ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా గుండెపోటు, స్ట్రోక్, అకాల మరణాలు సంభవించే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. లాస్ ఏంజిల్స్‌లోని సదరన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పబ్లిక్ హెల్త్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ హూమన్ అల్లే మాట్లాడుతూ.. పాజిటివ్ పరీక్షించినప్పటికీ తీవ్రమైన లక్షణాలు కనిపించని వారికి కూడా హృదయ సంబంధ సమస్యల ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. కరోనావైరస్ కొంతమంది వ్యక్తులకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తున్నట్లు కనిపిస్తోందని పరిశోధకులు

## భూకంపంతో కూలిన జైలు గోడ..

### 216 మంది ఖైదీలు పరారీ



**తెలంగాణవీణ, రాచీ**
పాకిస్థాన్‌లో మాలిర్ జిల్లా జైలు నుంచి సుమారు 216 మంది ఖైదీలు పరారీ అయ్యారు. సోమవారం రాత్రి ఈ ఘటన జరిగింది. భూకంపం రావడంతో జైలు గోడ కూలిపోయింది. దీంతో ఆ జైలు గదుల్లో ఉన్న ఖైదీలు పరారీ అయినట్లు అధికారులు చెబుతున్నారు. ఆదివారం నుంచి భూప్రకంపనలు రావడంతో ఖైదీల్లో ఆందోళన మొదలైంది. అయితే మాలిర్ జైలు పరిసర ప్రాంతాల్లో భారీగా తుపాకీ శబ్దాలు వినిపించాయి. సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. పరారీ అయిన ఖైదీలను పట్టుకునేందుకు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం 86 మంది ఖైదీలను ఆధీనంలోకి తీసుకున్నారు. జైలు ఏరియాను సీజ్ చేశారు. ఐడెంటీ కార్డు చూపించినవాళ్లను మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు. సింధ్ ప్రావిన్సు ప్రిజన్స్ శాఖ మంత్రి అలీ హసన్ జర్దారీ.. జైలు బ్రేక్‌కు చెందిన రిపోర్టును కోరారు. భూ ప్రకంపనలు ఎక్కువైన సమయంలో.. జైలులోని సర్కిల్ నెంబర్ 4, 5 గదుల్లో ఉన్న ఖైదీలను సురక్షిత ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వివిధ సెల్స్‌లో ఉన్న 600 మంది ఖైదీలు గదుల నుంచి బయటకు వచ్చేశారు. దాంట్లో నుంచి 216 మంది ఖైదీలు పరారీ అయినట్లు చెబుతున్నారు. ఇంకా 135 మంది ఖైదీలు ఆచూకీ చిక్కలేదు. పరారీ అయిన ఖైదీలను గుర్తించినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. మాలిర్ జైలులో ఎక్కువ శాతం డ్రగ్ సంబంధిత కేసుల్లో చిక్కుకున్న ఖైదీలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో ఎక్కువ శాతం మానసికమైన సమస్యలతో బాధపడుతుంటారని ఇన్‌స్పెక్టర్ జనరల్ గులామ్ నబీ మీమన్ తెలిపారు.

## అదానీపై మళ్లీ ఫోకస్ పెట్టిన అమెరికా న్యాయశాఖ



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ**
బిలియనీర్ గౌతం అదానీ కంపెనీలపై మళ్లీ అమెరికా ప్రాసిక్యూటర్లు ఫోకస్ పెట్టారు. ఇరాన్‌కు చెందిన ద్రవరూప పెట్రోలియం వాయువును గుజరాత్‌లోని ముంద్రా ఎయిర్‌పోర్టుకు అదానీ కంపెనీ తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై వాల్ స్ట్రీట్ జర్నల్ సోమవారం ఓ కథనాన్ని ప్రచురించింది. అయితే ఆ ఆరోపణలను అదానీ గ్రూపు కొట్టిపారేసింది. ఇరానీ ఎల్పీజీతో తమ సంస్థలకు ఎటువంటి లింకు లేదని అదానీ గ్రూపు స్పష్టం చేసింది. అవి నిరాధార ఆరోపణలు అని పేర్కొన్నది. ఇరాన్ గల్ఫ్ నుంచి ముంద్రా పోర్టు వరకు ట్యాంకర్లు ప్రయాణించినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ పేర్కొన్నది. అనేక ఎల్పీజీ ట్యాంకర్లను కార్గోలుగా వాడి అదానీ కంపెనీకి తరలించినట్లు నమోదు అయిన ఆరోపణలపై అమెరికా న్యాయ శాఖ సమీక్ష చేపట్టింది. తమ పోర్టుల వద్దకు ఇరాన్ కానీ, ఇరాన్ సంబంధిత నౌక ద్వారా తమకు కార్గోలు రాలేదని అదానీ గ్రూపు చెప్పింది. కావాలని ఆంక్షల ఉల్లంఘన జరగలేదని అదానీ సంస్థ పేర్కొన్నది. అమెరికా అధికారులు ఈ కేసులో ఎటువంటి విచారణ చేపట్టడం లేదని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మే నెలలో కొన్ని ఆదేశాలు జారీ చేశారు. ఇరానీ ఇంధనాన్ని లేదా పెట్రోకెమికల్ ఉత్పత్తులను ఖరీదు చేయడాన్ని ఆపేయాలన్నారు. ఒకవేళ ఎవరైనా ఆ దేశం నుంచి ఇంధనాన్ని కొనుగోలు చేస్తే వాళ్లపై ఆంక్షలు ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు.

## సంపాదకీయం

# వృధానీటి వినియోగం చేపట్టాల్సిందే

అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహదపడతాయి. వృధాగా పోతున్న నీటిని వాడుకోవాల్సిందే. బీళ్లకుమళ్లించాల్సిందే. అందుకు నదుల అనుసంధానం ముఖ్యం. ఎక్కడో ఒకచోట దీనికి అడుగు పడాలి. గోదావరి నదీ జలాలతో తెలుగు రాష్ట్రాలను సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. అయితే ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టులు ఏవీ గోదావరి జలాల వినియోగంలో పెద్దగా ఉపయోగపడడం లేదు. కాళేశ్వరం కేవలం ఎత్తిపోతలుకావడంతో దానివల్ల నీటిని నిల్వ చేయలేము. కేవలం పోలవరం మాత్రమే నీటిని నిల్వ చేయగలదు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. రూ.33 వేల కోట్లతో చేయవలసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాలి. గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిలపక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. బనకచర్లపై అనుమానాలు తొలగించాలి. కేంద్రానికి నివేదిక సమర్పించిన ఎపి ప్రభుత్వం తెలంగాణతో కూడా చర్చించి అనుమానాలు నివృత్తిచేసుకోవాలి. నీటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు చర్చించాలి. ఇకపోతే ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుల ను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని అమరావతి పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగ్‌పూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చేపట్టింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంపేర్కొన్నది. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/ రామాయపట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటు తనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించి నప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. అందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. ఇకపోతే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత మళ్లీ రాజధాని అమరావతికి ప్రాణప్రతిష్ట జరగడంతో పాటు..టెండర్లు ఖరారు కావడంతో పనులు వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాజధాని అన్నది రాష్ట్రానికి, దేశానికి వెన్నముక లాంటిది. అదే లేకుంటే ఏం జరిగిందో గత ఐదేళ్ల జగన్ పాలనలో చూశాం. రాజధాని నిర్మిణం పూర్తయివుంటే ఆర్థిక లావాదేవీలు సాగుతాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. ఇవేవీ పట్టని జగన్ ఐదేల్ల పాటు రాజధాని పేరుతో డ్రామాలు ఆడారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటింది.రెండు రాష్ట్రాల్లో పనితీరులో భేదం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి రాజధానికి కాలం చెల్లడంతో ఎపికి అమరావతిని చంద్రబాబు ప్రతిపాదించారు.ఆయన ఏది చూసినా ముందుచూపుతో చేస్తారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేస్తారు. అందుకు హైదరాబాద్‌లో ఐటి విస్తరణకు వేసిన పునాది చూడవచ్చు. ఇవాళ హైదరాబాద్ ఇంతగా అభివృద్ధిలో దూసుకుపోవడానికి చంద్రబాబు వేసిన తొలి అడుగే అని చెప్పక తప్పదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలో కొన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళ్లకు కట్టాయి. ఉమ్మడి హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే వీలున్నా..అమరావతి కోసం ఆనాటి సిఎం చంద్రబాబు మకాం మార్చారు. అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. అద్భుత నగరంగా.. హైదరాబాద్‌ను తలదన్నేలా నిర్మించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. కానీ ఆయన కలలు కల్లలు అయ్యాయి. అధికారం కోల్పోవడంతో అమరావతని కాలదన్నారు. హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మరో విశ్వనగరం నిర్మించాలన్న చంద్రబాబు కలలు సాకారం కాలేదు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో రానున్నమూడేళ్ల కాలంలో అమరావతి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. అమరావతితో పాటు, పోలవరం పూర్తి చేస్తే ఎపికి మహర్దశ పట్టనుంది. ఇదే సందర్భంలో గత జగన్ ప్రభుత్వంలో కాకుండా..అభివృద్ధి పేరుతో డబ్బుల పందేరానికి ఇక చెల్లుచీటి పలకాలి. లేకుంటే ఖజానా గుల్ల కాగలదు. ఎపిలో దశాబ్ద కాలంగా రాజధాని లేకుండా నెట్టుకు వచ్చారు.. రాజధాని ఏదంటే చెప్పలేని దైన్యంలో ప్రజలు ఉన్నారు. అమరావతి ఆగిపోయింది. పోలవరం నిలిచి పోయింది. భోగాపురం వరుసగా శంకుస్థాపనలకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో మళ్లీ అన్నీ పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. రానున్న ఐదేళ్లలో ఎపి రూపురేఖలు మారుతాయనడంల సందేహం లేదు. మచిలీపట్టణం తదితర పోర్టులకు కూడా ఇప్పుడే అడుగులు పడ్డాయి. పదేళ్లలో ఎక్కడా గుర్తించదగ్గ అభివృద్ధి కానరాలేదు. ఓ రకంగా తెలంగాణతో పోలిస్తే అన్నింటా వెనకబాటే కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకే ప్రజలు తిరిగి తెలుగుదేశం కూటమికి అధికారం కట్టబెట్టారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ కూడా అభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృధా చేశారని అన్న వాదనలను తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. అలాగే విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియను ముమ్మరం చేసింది.

# బార్కోప్రసాద్ సంస్థలు భారతదేశంలో ప్రప్రథమంగా ఆవిష్కరిస్తున్న హెచ్ డి అర్ ప్రొజెక్షన్ కలర్ గ్రేడింగ్ సదుపాయం




**తెలంగాణవీణ, శేరిలింగంపల్లి ప్రతినిధి**

లేజర్ సినిమాలో ప్రపంచ అగ్రగామి సంస్థ అయిన బర్కో మీడియా,వినోదరంగాలలో అగ్రగామి సంస్థ అయిన ప్రసాద్ ఫిల్మ్ లాబ్స్,నేడు భారతదేశపు మొట్టమొదటి హెచ్ డి అర్ బార్కో కలర్ గ్రేడింగ్ సౌకర్యాన్ని ఆవిష్కరించనున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ భాగస్వామ్యం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ను కొత్తమెరుగులతో తీర్చిదిద్దుతుందనీ ఒక ప్రకటన లో తెలిపారు.అంతేకాక నైపుణ్యతతో కూడిన హెచ్ డి అర్ కంటెంట్ ను విస్తరింపజేస్తుందనీ, సినీ ప్రపంచంలో నూతన అన్వేషణ,శ్రేష్టత దిశగా ఈ రెండు సంస్థలు అంకితభావంతో సేవలందించనున్నాయి. పోస్ట్-ప్రొడక్షన్లో మార్గదర్శక పురోగతుల వారసత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్న ప్రసాద్ సంస్థ యొక్క కటింగ్ ఎడ్జ్ గ్రేడింగ్ సూట్ బర్కో యొక్క హెచ్ డి అర్ లైటస్టీరింగ్ టెక్నాలజీ టూల్కిట్,బర్కో హెచ్ డి అర్ లైటబాక్స్ అండ్ బర్కో ఎల్ ఎస్ 4-పి హెచ్ డి అర్ లైటస్టీరింగ్ ప్రొజెక్టర్ పరిజ్ఞానంతో కూడిన టూల్ కిట్ ద్వారా శక్తిని పొంది పనిచేస్తుందన్నారు. నిరాటంకమైన గ్రేడింగ్ ప్రాసెస్ నాణ్యతాపరమైన నియంత్రణను అనుమతించి చిత్రనిర్మాత దృష్టి పోస్ట్ ప్రొడక్షన్ లోనే జీవం పోసుకునేలా,సినిమా థియేటర్లలో సరిగ్గా తెరపై ప్రదర్శించబడేలా చేస్తుందన్నారు ఈ రెండు సంస్థల భాగస్వామ్యంతో చిత్ర నిర్మాణంలో ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత నిపుణుల సహకారం ద్వారా, బర్కో యొక్క హెచ్ డి అర్. రంగుల ఖచ్చితత్వం, అద్భుతమైన దృశ్యమాన కథలను ఆవిష్కరించడానికి అవకాశాలను అందిస్తుందన్నారు. ప్రసాద్ సంస్థలో మా వారసత్వం ఎల్లప్పుడూ చలనచిత్ర నవీన సాంకేతికత నైపుణ్యాలను అందిపుచ్చుకోవటంలో ముందుంటుందనీ,బార్కో లేజర్ ప్రొజెక్షన్ కలర్ గ్రేడింగ్ సదుపాయంతో భారతదేశంలో మొట్టమొదటి హెచ్ డి అర్ ను పరిచయం చేయడం వల్ల చిత్రనిర్మాతలు వారి కళాత్మక దృష్టిని అత్యంత ఖచ్చితత్వంతో సాధించడానికి మేము అత్యుత్తమ ఇన్ గ్లాస్ అంతర్గత మౌలిక సదుపాయాలను అందిస్తున్నామనీ తెలిపారు. బర్కో తో మా భాగస్వామ్యం అత్యాధునిక పరిష్కారాలతో పోస్ట్-ప్రొడక్షన్ ముందుకు నడిపిస్తూనే ఉంటామని భరోసా ఇస్తున్నామనీ, ఇప్పటికే జరుగుతున్న ప్రధాన ప్రాజెక్టుల ప్రారంభ సమయంలో ఎదురైన అనుభవాలు,బలమైన శ్రేణి ఈ పురోగతికి సంబంధించిన ఆవశ్యకతలు గురించి సమగ్రంగాతెలియజేస్తాయనీ ప్రసాద్ ఫిల్మ్ లాబ్స్ సి టి ఓ అభిషేక్ ప్రసాద్ అక్కినేని తెలిపారు.ప్రసాద్ పోస్ట్ ప్రొడక్షన్ స్టూడియో ప్రారంభించడం వల్ల ఈ ప్రాంతంలో బార్కో సినిమా వేగంగా విస్తరిస్తోందనీ, వచ్చే ఐదేళ్లలో బర్కో యొక్క 80 కొత్త హెచ్ డి అర్ చలనచిత్రాలు మార్కెట్లో ప్రవేశపెట్టేందుకు క్యూబ్, టిడిఐ తో కొత్త భాగస్వామ్యాల ద్వారా భారతదేశంలో వృద్ధి పటిష్టంగా ఉంటోందన్నారు. భారతదేశంలోని విస్తారమైన చలనచిత్ర వారసత్వంలో లోతుగా పాతుకుపోయిన ఓ అగ్రగామి సంస్థగా ఉ న్న ప్రసాద్ ఫిల్మ్ లాబ్స్ మా భాగస్వామ్యం ద్వారా, అద్భుతమైన సినిమాను అందరికీ అందుబాటులో ఉంచాలనే మా లక్ష్యాన్ని నెరవేర్చడానికి మేము మరొక అర్థవంతమైన ముందడుగు వేస్తామని బర్కో సినిమా యొక్క ఈవీపీ.జర్విన్ దామ్బెర్గ్ అన్నారు.

# అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి లో నిలిచిపోయిన మురికి నీరు

-పట్టించుకోని జిహెచ్ఎంసి, ఎమ్మెల్యే,కార్పొరేటర్
-బిఆర్ఎస్ నేత రవికుమార్ యాదవ్ డిమాండ్






**తెలంగాణవీణ, శేరిలింగంపల్లి ప్రతినిధి**

పాపిరెడ్డికాలాని చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో నిండిన వర్షపు నీటిని పర్యవేక్షించిన బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రవి యాదవ్ పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శేరిలింగంపల్లి 106 డివిజన్ లో సకల సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్న మీసాలకు సంపంగి నూనె రాసుకున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కార్పోరేటర్ కొమ్ముకై చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిన తొలగించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు ప్రజల సమస్యలు పరిష్కరించకుండా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ తో పాటు డిప్యూటీ కమిషనర్ వ్యవహారం ప్రజలకు నచ్చడం లేదని తెలుస్తోంద న్నారు, ఆరంభ టౌన్షిప్ లో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ పలు అందులో కాలువ తీసి గోపి చెరువు తూముని మూసివేశాడని తెలిపారు,గోపీ చెరువును మినీ ట్యాంకుబండ్ గా మారుస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మినీ ట్యాంక్ బండ్ డబ్బులను సొంత ప్రయోజనాలకు వాడుకున్నాడని దుయ్యబట్టారు రాజీవ్ గృహకల్పలో కనీసం వాహనాల పార్కింగ్ లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు చేపట్టడంతో వాహన యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,రాత్రి సమయాలలో గంజాయి మత్తు తాగే కొంతమంది యువకులు రాత్రి రెండు మూడు గంటల సమయంలో రోడ్లపై తిరుగుతున్న పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబడ్డారు, సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రవి యాదవ్ సొంత ఖర్చులతో తక్షణమే చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని ఆయిల్ ఇంజన్ల ద్వారా తొలగించడానికి పంపులు ఫిట్టింగ్ చేసి సిద్ధం చేశారు, దీంతో ఉద్యోగస్తులకు వాహన యజమానులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయని పేర్కొన్నారు, ఇక్కడ ఖాళీ స్థలాలు కనబడితే అక్కడ కార్పొరేటర్ ఉదయం నాస్టా మధ్యాహ్నం భోజనం రాత్రిపూట ఫుల్ భోజనం లాగా భూములను తింటున్నాడని వ్యాఖ్యానించారు,ఇందులో కొంతమంది మహిళలు ఉన్నట్లు రవి కుమార్ దృష్టికి వచ్చిందని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు,ఈ కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ తో పాటు పార్టీ నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శర్మిష్ఠ పనోలికి బెయిల్ నిరాకరించిన కలకత్తా హైకోర్టు



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ**

కలకత్తా హైకోర్టు లో 22 ఏళ్ల న్యాయ విద్యార్థిని ఇన్‌స్టా ఇన్‌ఫ్లూయెన్సర్ శర్మిష్ఠ పనోలి కి చుక్కెదురైంది. ఆమెకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. దేశంలో వాక్ స్వాతంత్ర్యం ఉన్నదని, అయితే అది ఏ ఒక్కరి మత ప్రయోజనాల ను దెబ్బతీయడాన్ని అనుమతించదని వ్యాఖ్యానించింది.కేసు తదుపరి విచారణను కోర్టు జూన్ 5కు వాయిదా వేసింది. ఆరోజు కేసుకు డైరీని సబ్మిట్ చేయాలని కలకత్తా పోలీసులను ఆదేశించింది. కాగా శర్మిష్ఠ పనోలి ఆపరేషన్ సింధూర్ సందర్భంగా ఓ వీడియోను తన ఇన్‌స్టా ఖాతాలో పోస్టు చేసింది. ఆపరేషన్ సింధూర్‌పై బాలీవుడ్ ప్రముఖులు స్పందించకపోవడాన్ని ఆ వీడియోలో ప్రశ్నించింది. అయితే ఆ వీడియో ఓ మతాన్ని అవమానించేలా ఉందని విమర్శలు రావడంతో ఆమె డిలీట్ చేసింది. తన వీడియో ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించాలని కోరింది. అయినా కలకత్తా పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత ట్రయల్ కోర్టులో హాజరుపర్చగా జూన్ 13 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ట్రయల్ కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ పనోలి తరఫు న్యాయవాది కలకత్తా హైకోర్టులో పిటిషన్ వేశారు. కానీ కలకత్తా హైకోర్టు కూడా ట్రయల్ కోర్టు తీర్పునే సమర్థించింది. పనోలీకి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

# లఢక్‌లో 85 శాతం ఉద్యోగాలు స్థానికులకే..

## కేంద్రం కీలక ప్రకటన




**తెలంగాణవీణ, న్యూఢిల్లీ**

కేంద్రపాలిత ప్రాంతమైన లఢక్‌లో నివసిస్తున్న ప్రజల భాష, సంస్కృతి, రాజ్యాంగ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారి స్థానికత, రిజర్వేషన్ల అంశంపై అధికారిక ప్రకటన చేసింది. అక్కడ 85 శాతం ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వాలని నిర్ణయించింది. 15 ఏళ్లకు మించి ఆ ప్రాంతంలో నివసిస్తున్నవారు, కనీసం 7 ఏళ్లపాటు అక్కడ చదువుకొని, 10 లేదా 12వ తరగతి పరీక్షలకు హాజరై ఉంటే స్థానికులుగా గుర్తించాలని నిర్ణయించింది.అంతేకాకుండా లఢక్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో మూడులో ఒక వంతు సీట్లు మహిళలకే కేటాయించనున్నారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి రానున్నాయి. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్-370ని 2019లో రద్దు చేసిన తర్వాత.. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించారు. జమ్ముకశ్మీర్, లఢక్ రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ఏర్పడ్డాయి. ఈ క్రమంలో తమ భాష, సంస్కృతి, హక్కుల పరిరక్షణ కోసం స్థానికంగా నిరసనలు జరుగుతున్నాయి. దాంతో స్థానికుల ప్రయోజనాలు లక్ష్యంగా కేంద్రం తాజా నిర్ణయం తీసుకుంది. లఢక్ ప్రజల స్థానికత నిర్ధారణకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేతృత్వంలో 2023 జనవరిలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఈ బృందం స్థానికుల సమస్యలను తెలుసుకొని ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేసింది. మరోవైపు ఇవే డిమాండ్లపై పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా 2024 అక్టోబర్‌లో ఢిల్లీలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టింది.

# కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి అధికారులు అడ్డుకట్ట వేయాలి

**-విద్యను వ్యాపారం చేస్తే ఊరుకునేది లేదు.**
**-విద్యా శాఖ మంత్రిని తక్షణమే నియమించాలి.**
**-ఇష్టానుసారం ఫీజులు పెంచుకోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారుతుంది.**
**-పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారమా.**
**- కసిరెడ్డి మణికంఠరెడ్డి,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు.తెలంగాణ**




**తెలంగాణ వీణ,సిద్దిపేట...**
విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి అధికారులు ముందస్తు అడ్డుకట్ట వేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి కార్పొరేట్ విద్యా సంస్థలకు హెచ్చరించారు.. మంగళవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు..ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం గాకముందే కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా వ్యాపారానికి తెర లేపాయని, ముందస్తు అడ్మిషన్లు చేయడమే కాకుండా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లను ముందుగానే అమ్ముతున్నారని, కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు ఒక్క పాఠశాలకు పర్మిషన్ తీసుకొని అదే పర్మిషన్తో నాలుగైదు చోట్ల బ్రాంచ్లుగా ఏర్పాటు చేసి పాఠశాలలు నడిపిస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డొనేషన్ల పేరుతో ఫీజులు వసూలు చేస్తూ, ఫీజుల నియంత్రణ చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్ట రీతిలో ఫీజులను పెంచి తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయల దండుకుంటున్నారని, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీపై విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలని,వారి దోపిడీకి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని అలాంటి విద్యాసంస్థల గుర్తించి వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస వసతులు మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచే విధంగా విద్యాధికారులు చర్యలు ముమ్మరం చేయాలని అన్నారు.రాష్ట్రంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రిత్వ శాఖ ఖాళీగా ఉండటం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడిపోయే అవకాశమున్నందున ప్రత్యేకంగా విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఖాళీగా ఉపాధ్యాయ, లెక్చరర్ల పోస్ట్ లను భర్తీ చేయాలని,ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు ఎక్కువగా కేటాయించాలన్నారు.ఇంజనీరింగ్ కాలేజీల్లో బీ కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని కోరారు..నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు తమ ఆగడాలను ఆపకుంటే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ప్రత్యక్ష దాడులకు సైతం వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్, జిల్లా నాయకులు జక్కుల అనిరుద్ సిద్దుల సుమన్ లు ఉన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**-అనుమతి లేని డ్రోన్, డిజే సౌండ్స్ పై చర్యలు**
**-బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు**
**-ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించరాదు**
**-పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**




**తెలంగాణ వీణ ,పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్:**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపురామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 2025, జూన్ 01 నుండి 2025,జూలై 01 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్) మరియు 22 (2) (ఏ) & ( బీ), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నంబర్ IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 2025, జూన్ 01 ఉదయం 6:00 గంటల నుండి 2025, జూలై 01 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# భూభారతిచట్టం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ప్రారంభం

**-స్థానిక తాసిల్దార్ గుగులోతు దేవ సింగ్**

**తెలంగాణ వీణ,నాంపల్లి...**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం లో భాగంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నాంపల్లి మండలంలోని మంగళవారం స్థానిక నాంపల్లి గ్రామపంచాయతీ నందు మండలంలోని తిరుమలగిరి గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సులు నాంపల్లి తహసిల్దార్ గూగుల్ లోతు దేవ సింగ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు, వారు మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులు జూన్ 3 తారీఖున ప్రారంభమై జూన్ 20 వరకు ఈ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న ఈ రెవెన్యూ సదస్సులలో గ్రామాలలో ఉన్న భూమి సమస్యలు ఎలాంటివి ఉన్న మీ గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ధరణి పోర్టల్ లో లోపాలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి నూతనంగా భూభారతి చట్టం అమల్లోకి తెచ్చి గ్రామాలలో రైతుల భూ సమస్యలు తక్షణమే తీర్చాలని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, మీ గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను ఆ గ్రామంలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూమి సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ డి వెంకన్న, గిరిదావరి జి విజయ, హమీద్, రమేష్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.




# భూ సదస్సు ప్రారంభించిన

**తాసిల్దార్ శ్రీకాంత్**



**తెలంగాణ వీణ/ చేగుంట**
రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరిస్తామని చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చందాయిపెట్ లో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా తాను మాట్లాడుతూ ఇంతకు ముందు ఉన్న ధరణికి, బదులు, ఈ ప్రభుత్వం,భూ భారతి,చట్టం తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యను ఈ రెవిన్యూ సదస్సు ద్వారా దరఖాస్తు చేసుకుంటే, వివిధ స్థాయిలలో ఆ సమస్యలు తప్పకుండా పరిష్కారం అవుతాయని, ప్రజలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరంలేదన్నారు.ఈరోజ నిర్వహించిన సదస్సులో 40 ఫిర్యాదు వచ్చాయని తెలిపారు, ఈ కార్యక్రమం లో తహసీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ స్వప్న, రెవిన్యూ సిబ్బంది, ఏ ఈ ఓ, శోభరాణి తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల గురించి అవగాహన



**తెలంగాణ వీణ/ చేగుంట...**




మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు ఆశా వర్కర్లకు సీజనల్ వ్యాధుల గురించి ముఖ్య సూచనలు చేసిన డిహెచ్ అండ్ హెచ్ ఓ శ్రీరాములు. వారు మాట్లాడుతూ కొత్తగా పెళ్లయిన దంపతుల వివరాలు నమోదు చేసుకోవాలని మరియు కుటుంబ నియంత్రణ కోసం వాడే టి సి క్యాప్సిల్స్ పద్ధతుల గురించి చాలా బాగా వివరించారు అలాగే ఫీల్డ్ స్టాఫ్ కి సీజనల్ వ్యాధుల గురించి వివరించి గ్రామంలో ప్రతి ఇంటి వారికి నీరు నిల్వ ఉండకుండా దోమలు కుట్టకుండా ఉండడానికి ప్రజలు కు అవగాహన కల్పించాలని చెప్పారు. గ్రామంలో ఆశ వర్కర్లు అందుబాటులో ఉంటారని కావున జ్వరాలు వస్తే వెంటనే ఆశ వర్గాలకు తెలియజేయాలని చెప్పారు. అలాగే గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలు కూడా ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించాలని తెలియజేశారు. అలాగే ముఖ్య విషయం ఏమిటంటే డెంగ్యూ జ్వరాలు వస్తే ప్రాణాంతకం కావున దోమలు కుట్టకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆరోగ్య శాఖ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# ఓయూలో అడ్వకేట్ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు..



**తెలంగాణ వీణ/ఓయూ:**
మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన వేడుకలను అడ్వకేట్ జ్యోతి ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురికి హెల్మెట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా న్యాయవాది జ్యోతి మాట్లాడుతూ హరీష్ రావు ఇలాగే జీవితాంతం ప్రజా సేవ చేస్తూ ఉండాలని ఆయన మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ రమేష్, సిగ వెంకట్, బోయపల్లి నాగరాజు, కోనపురం శిశుపాలల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేయాలి..

**లేని పక్షంలో ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటానని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిక...**





**తెలంగాణ వీణ/ఓయూ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేయని పక్షంలో ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటానని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ నోటిఫికేషన్ లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ మెయిన్ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు నిరుద్యోగులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆవిర్భావ దినోత్సవం రోజున జాబ్ నోటిఫికేషన్ లను విడుదల చేస్తుందని నిరుద్యోగులు వేచి చూసారని అన్నారు. వెంటనే అన్ని నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈసారి చచ్చేదా.. ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చేదా తేల్చుకుంటామని అన్నారు.

# షెడ్ల నిర్మాణాలకు అనుమతులు ఎక్కడ?

**-కాప్రాలో అక్రమ నిర్మాణాల జోరు ...**

**-పట్టించుకోని అధికారులు...**



**తెలంగాణవీణ,కాప్రా...** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. సాధారణ నివాస షెడ్ల నిర్మాణాలకు ఏలాంటి అనుమతులు లేకుండానే బారీ షెడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తెరవెనుక మద్దతు ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఏ చిన్న నిర్మాణం చేపట్టాలన్నా మున్సిపల్ అనుమతులు పొందాల్సి ఉంది. అయితే చర్లపల్లి డివిజన్ లో నిబంధనలు గాలికి వదిలేస్తున్నారన్న విమర్శలున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా షెడ్ల నిర్మాణాలు పుట్టుకొస్తున్నాయని పలువురు ఆరొపిస్తున్నారు.

# నాణ్యమైన విత్తనాలను వాడాలి





**తెలంగాణ వీణ /చేగుంట...** మెదక్ జిల్లా, చేగుంట మండల పరిధిలోని రైతు వేదిక యందు ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తనాలు ఉత్పత్తి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి హరిప్రసాద్ మాట్లాడుతూ విత్తనాలు ఉత్పత్తి చేసుకొని తర్వాత సీజన్ కు వాడుకోవడానికి వరి Mtu 1010 మరియు పెసర Mgg 295 ఫౌండేషన్ సీడ్ ను రాజేంద్రనగర్ వ్యవసాయ విద్యాలయం నుండి ప్రతి రెవెన్యూ గ్రామానికి 2 వరి విత్తన సంచులు మరియు 1 పెసర విత్తన సంచి రైతులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమం యొక్క మానిటరింగ్ ఆఫిసర్ అయిన శాస్త్రవేత్త చైతన్య మేడం, వ్యవసాయ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు మాధవి, కల్యాణి, భూపాల్, రేణుకా మరియు రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామ సభలను సమస్యలు ఉన్న రైతులు,ప్రజలు వినియోగించుకోవాలి

**-జిల్లాలోని 23 మండలాల్లో 32 గ్రామాల్లో మొదలైన రెవెన్యూ గ్రామసభలు**

**-భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**



**తెలంగాణ వీణ,సూర్యాపేట...** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం 20-25 రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గరిడేపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సధస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు రెవెన్యూ గ్రామాలలో ముందుగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం జిల్లాలోని తిరుమలగిరి మండలంలో గల జలాల్ పురం గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. సదస్సులో దరఖాస్తులు స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా సదస్సులో దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను అందించాలన్నారు. సదస్సులో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులు వ్రాయడానికి సహకరించాలన్నారు. రెవెన్యూ సదస్సులు పక్కా ప్రణాళికలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల, ప్రజల నుండి రెవెన్యూ అంశాలపై దరఖాస్తుల స్వీకరిస్తారని, సమస్యలకు సంబంధించిన దరఖాస్తులన్నింటికీ తప్పక రసీదు ఇస్తారని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులను విచారణకు వచ్చిన అధికారులకు గ్రామస్థాయిలో అందరూ సహకరించాలని కలెక్టర్ సూచించారు. భూ భారతి చట్టంలో అధికారుల వికేంద్రీకరణ చేయడం జరిగిందని ఎక్కువ శాతం దరఖాస్తులు తాసిల్దార్, ఆర్డీవో స్థాయిలోనే పరిష్కరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈరోజు జరిగిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి 91 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిపిఓ యాదయ్య, తాసిల్దార్ హరిప్రసాద్ , ఆర్ఐ జాజిరెడ్డి ,జూనియర్ అసిస్టెంట్ అనిత, అజయ్, వినోద్ ,శ్రీశైలం సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతితో సమస్యలకు శాశ్వత పరిష్కారం...

**-గండీడ్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**తెలంగాణ వీణ,గండీడ్ మహబూబ్ నగర్ జిల్లా** గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి,కప్లాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా లబ్ధిదారుల గృహ నిర్మాణాలకి స్థానిక నాయకులు అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే & డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు.కప్లాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన భూ భారతి - రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం విత్తు కొద్ది పంట" కార్యక్రమంలో భాగంగా రైతులకు విత్తనాలను పంపిణి చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని,ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేశారన్నారు.పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని అన్నారు.భూమి ఉన్న ప్రతి రైతుకు హక్కు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో భూసమస్యల పరిష్కారం కోసం కోర్టుల చుట్టూ తిరిగి డబ్బు,సమయం వృథా అయ్యేదే తప్ప సమస్య పరిష్కారమయ్యేది కాదన్నారు.భూభారతి చట్టంతో ఎన్నో ఏండ్లుగా పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం లభించనుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో. గండీడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,గండీడ్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, తహసిల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో దేవన్న, డిప్యూటీ తహసిల్దార్ మాధవి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బాలయ్య, సుదర్శన్ రావు, రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాజీ హోంమంత్రి జానారెడ్డిని కలిసిన పీసిసి మాజీ మెంబర్ ఏల్ల బుచ్చిరెడ్డి





**తెలంగాణ వీణ/తార్నాక:** మాజీ హోం మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డిని మంగళవారం తార్నాకకు చెందిన పీసీసీ మాజీ మెంబర్ ఏల్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు తార్నాక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేస్తూ జానారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జానారెడ్డి పాత్ర ఎంతో కీలకం అన్నారు. జానారెడ్డిని కలిసిన వారిలో ఏల్ల రాజశేఖర్రెడ్డి, ప్రవీన్, చంద్రమౌళి, మల్లికార్జున్రెడ్డి, సత్యానారాయణరావు, మల్లేషం, పాండు యాదవ్, ఆచార్య నాగార్జున స్వామి తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి

**జువ్వాడి నర్సింగరావుకు ఘన సన్మానం**




**తెలంగాణ వీణ,జగిత్యాల** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసేందుకు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా డబ్బా కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి మాజీ ఎంపిటిసి దేవేందర్ మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్.మాజీ ఉపసర్పంచ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూస రాజేశ్వర్ డైరెక్టర్ భుఖ్య రాజేందర్ యువ నాయకుడు దేశెట్టి జీవన్ తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్

## రెండోరోజూ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

### అమ్మకాల ఒత్తిడితో డౌన్..!

తెలంగాణవీణ, బిజినెస్



వారంలో రెండోరోజైన మంగళవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. గ్లోబల్ మార్కెట్‌లో సానుకూల ప్రవనాలతో మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. రియాల్టీ మినహా అన్నిరంగాల్లో అమ్మకాలు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 81,492.50 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సూచీలు నష్టాల్లోకి జారుకుతున్నాయి. ఇంట్రాడేలో 81,774.23 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,575.09 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. చివరగా 636.24 పాయింట్లు పతనమై.. 80,737.51 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 174.10 పాయింట్ల నష్టంతో 24,542.50 పాయింట్ల వద్ద ముగిసింది. మార్కెట్‌లో దాదాపు 1,701 షేర్లు లాభపడగా.. 2,148 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం తగ్గింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. రియాల్టీ ఇండెక్స్ ఒకశాతం పెరిగింది.బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, ప్రైవేట్ బ్యాంక్, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు 0.5-1 శాతం తగ్గాయి. నిఫ్టీలో అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, కోల్ ఇండియా, పవర్ గ్రిడ్ నష్టపోగా.. గ్రాసిమ్ ఇండస్ట్రీస్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎం అండ్ ఎం, బజాజ్ ఆటో, సిప్లా లాభపడ్డాయి. ఇదిలా ఉండగా.. నిఫ్టీ బ్యాంక్ ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి 56,161 పాయింట్లను తాకింది. మరో వైపు మంగళశారం ఆసియా మార్కెట్లు లాభపడ్డాయి. బీఎస్ఈలో 100కి పైగా స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరాయి. ఇందులో గార్డెన్ రీచ్, రాడికో ఖైతాన్, దీపక్ ఫెర్టిలర్స్, ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్, సోలార్ ఇండస్ట్రీస్, భారతి హెక్సాకామ్, సిటీ యూనియన్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, ఇంటెలెక్ట్ డిజైన్, ఇండియన్ బ్యాంక్ ఉన్నాయి. ప్రోస్టార్మ్ ఇన్ఫో సిస్టమ్స్ షేర్లు ఐపీఓ ధర కంటే 19శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయ్యాయి. బీఎస్ఈలో 20.05 శాతం పెరిగి రూ.126.05 వద్ద ముగిశాయి.

## మైక్రోసాఫ్ట్‌లో మరో రౌండ్ లేఆఫ్‌లు.. 300 మంది తొలగింపు

తెలంగాణవీణ, బిజినెస్

ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగులకు షాకిచ్చింది. దాదాపు 300 మందికిపైగా ఉద్యోగులకు లేఆఫ్స్‌ప్రకటించింది. తాజా తొలగింపులు వాషింగ్టన్ కార్యాలయం నుంచి ఉన్నట్లు తెలుస్తోంది. తాజా కోతలు సంస్థలోని మొత్తం సిబ్బందిలో 1 శాతం కంటే తక్కువ అని ది సియాటిల్ టైమ్స్ నివేదిక తెలిపింది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తున్నాం' అని మైక్రోసాఫ్ట్ తన అధికారిక ప్రకటనలో తెలిపింది. తాజా రౌండ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ప్రొడక్ట్ మేనేజర్లు ఎక్కువగా ఎఫెక్ట్ అయినట్లు సమాచారం.కాగా, మైక్రోసాఫ్ట్ గత నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి





లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరిలో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే.

## భారీగా పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..!

తెలంగాణవీణ, బిజినెస్

బంగారం ధరలు మళ్లీ పరుగులు పెడుతున్నాయి. ఇటీవల లక్ష రూపాయలకుపైగా చేరిన తులం బంగారం ధర.. తర్వాత క్రమంగా దిగి వచ్చింది. ఒక్కసారిగా రూ.95 వేలకు దిగువన వచ్చింది. ఆ తర్వాత మెల్లమెల్లగా పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం మళ్లీ ఎగబాకుతోంది. మంగళవారం (జూన్ 3)న దేశీయంగా బంగారం ధర పెరిగింది. జూన్ 2న ధరలతో పోల్చుకుంటే తులంపై ఏకంగా 1500 వరకు పెరిగింది. ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,850 ఉండగా, 94 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,610 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో ధర రూ.1,00,100 వద్ద ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఈ ధరలు



అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా ఉండకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతాలను బట్టి జీఎస్టీ ఇతర ఛార్జీల ఆధారంగా ధర ఉంటుందని గుర్తించుకోండి.ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,850 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,610 ఉంది.

-ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.99,000 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,760 ఉంది.

-హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,850 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,610 వద్ద కొనసాగుతోంది.

**బంగారం ధర ఎలా నిర్ణయించబడుతుంది?**

24 క్యారెట్ల బంగారం దాని స్వచ్ఛత కారణంగా ఎల్లప్పుడూ ప్రీమియం కొనుగోలుదారుల మొదటి ఎంపికగా నిలిచింది. మరోవైపు, 22 క్యారెట్ల బంగారం బలమైనదిగా, ఆభరణాలకు ఉత్తమమైనదిగా పరిగణిస్తారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలు, ప్రభుత్వ పన్నులు, రూపాయి విలువలో హెచ్చుతగ్గులు వంటి అనేక కారణాల వల్ల భారతదేశంలో బంగారం ధర మారుతుంది. బంగారం పెట్టుబడి సాధనం మాత్రమే కాదు, మన సంప్రదాయాలు, పండుగలలో కూడా ఒక ముఖ్యమైన భాగం. ముఖ్యంగా వివాహాలు, పండుగల సమయంలో దీని డిమాండ్ పెరుగుతుంది.

## ఐపీఎల్ ఛాంపియన్‌గా ఆర్సీబీ..

### భావోద్వేగానికి లోనైన కోహ్లీ..!

ఐపీఎల్ చరిత్రలో కొత్త ఛాంపియన్ అవతరించింది. 18 ఏళ్లుగా ట్రోఫీ కోసం పడిగాపులు కాస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలి టైటిల్‌ను గెలుపొందింది. ఆరంభ సీజన్ నుంచి ఆర్సీబీకి ఆడుతున్న విరాట్ కోహ్లీ ఇదే మొదటి ట్రోఫీ. దాంతో, అతడు భావోద్వేగానికి లోనయ్యాడు. ఈ లెజెండరీ ఆటగాడు ఉబికివస్తున్న కన్నీళ్లను దాచలేకపోయాడు.అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌పై 6 పరుగులతో బెంగళూరు విజయం సాధించగానే విరాట్ తనను తాను కంట్రోల్ చేసుకోలేకపోయాడు.పట్టలేనంత సంతోషంతో మైదానంలోనే కూలబడిపోయి.. ఈ నేలకు వందనం.. అంటూ నమస్కరించాడు. అనంతరం తన మాజీ సహచరుడు ఏబీ డివిలియర్స్‌ను హత్తుకున్న కోహ్లీ.. భార్య అనుష్క శర్మ కు బిగ్ హగ్ ఇచ్చి తన జట్టు విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నాడు.ఈ విజయం నాకే కాదు అభిమానులకు, మా జట్టుకు




ఎంతో ప్రత్యేకం. 18 ఏళ్ల మా కల సాకారమైంది. ఆర్సీబీ విజయం కోసం నేను చేయాల్సిందంతా చేశాను. ఇలాంటి రోజు వస్తుందని నేను అస్సలు ఊహించలేదు. హేజిల్‌వుడ్ చివరి బంతి వేశాక జట్టులోని ప్రతిఒక్కరం ఎంతో భావోద్వేగానికి లోనయ్యాం. ఆరంభ సీజన్ నుంచి నేను ఆర్సీబీకే ఆడుతున్నా. నా హృదయం ఎప్పుడూ బెంగళూరుతోనే ఉంటుంది. ఈరోజు రాత్రి నేను చిన్నపిల్లాడిలా హాయిగా నిద్రపోతాను' అని కోహ్లీ తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు.


**8 అర్ధ శతకాలతో..**

ఐపీఎల్ తొలి సీజన్ నుంచి కోహ్లీ ఆర్సీబీని అట్టిపెట్టుకొని ఉన్నాడు. ఫెయిల్యూర్ టీమ్ అనే ముద్ర పడినా సరే అతడు మాత్రం బెంగళూరును మాత్రం వీడలేదు. 2016లో కెప్టెన్‌గా జట్టును ఫైనల్‌కు తీసుకువెళ్లిన విరాట్.. టైటిల్ కరువు మాత్రం తీర్చలేకపోయాడు. 17వ సీజన్ ముందు కెప్టెన్సీ వదులుకున్న విరాట్.. ఒత్తిడి లేకుండా ఆడడం మొదలెట్టాడు. 18వ సీజన్లో 8 అర్ధ శతకాలతో ఆర్సీబీ విజయాల్లో కీలక పాత్ర పోషించిన అతడు.. ఫైనల్లోనూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓవైపు వికెట్లు పడుతున్న 43 పరుగులతో జట్టు భారీ స్కోర్‌లో భాగయ్యాడీ రన్ మెషీన్. 191 రన్స్ ఛేదనలో పంజాబ్‌ను 184కే కట్టడి చేసిన ఆర్సీబీ తొలిసారి విజేతగా అవతరించింది.

# స్పోర్ట్స్


## అర్ధ శతకాలతో రెచ్చిపోయిన కుర్రాళ్లు ..

### తొలి అనధికారిక టెస్టు డ్రా..!



ఇంగ్లండ్ గడ్డపై భారత కుర్రాళ్లు తమ తడాఖా చూపించారు. బౌలింగ్ దళం విఫలమైనా బ్యాటింగ్‌లో తమకు తిరుగులేదని చాటారు. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఇంగ్లండ్ లయన్స్ బౌలర్లను ఉతికారేస్తూ అర్ధ శతకాలతో కదం తొక్కారు. ఏకంగా టాపార్డర్లోని నలుగురు హాఫ్ సెంచరీలతో రెచ్చిపోవడంతో ఇరుజట్ల మధ్య జరిగిన మొదటి అనధికారిక టెస్టు డ్రాగా ముగిసింది. 30 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్‌కు ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(64), అభిమన్యు ఈశ్వరన్(68)లు శుభారంభం ఇచ్చారు. ఈ ఇద్దరు త్వరగానే ఔటైనా.. నాలుగో రోజు ధ్రువ్ జురెల్(53 నాటౌట్), నితీశ్ రెడ్డి (52 నాటౌట్)లు అజేయంగా నిలవడంతో మ్యాచ్ ఫలితం తేలకుండా డ్రా అయింది.తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసిన భారత్.. అనంతరం ఇంగ్లండ్ లయన్స్‌ను కట్టడి చేయడంలో విఫలమైంది. బౌలర్లు తేలిపోవడంతో లయన్స్ 587 పరుగులకు ఆలౌట్ అయింది. 30 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ నాలుగో రోజు 2 వికెట్ల నష్టానికి 241 పరుగులు చేసింది. ఓపెనింగ్ జోడీ తొలి వికెట్‌కు 123 పరుగులతో గట్టి పునాది వేయగా.. కుర్రాళు ధ్రువ్ జురెల్(53 నాటౌట్), నితీశ్ రెడ్డి (52 నాటౌట్)లు ప్రత్యర్థి బౌలర్లను ఓ ఆట ఆడుకున్నారు. మూడో వికెట్‌కు వీళ్లిద్దరూ 81 రన్స్ జోడించి ఇంగ్లండ్ లయన్స్ బౌలర్లను విసిగించారు. దాంతో, మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇరుజట్ల మధ్య జూన్ 6న రెండో టెస్టు మొదలు కానుంది.

## ప్రీ- క్వార్టర్స్‌లో సింధు, సాత్విక్ జోడీ.. ప్రణయ్ ఇంటికి



ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు శుభారంభం చేసింది. చిరకాల ప్రత్యర్థి నొజోమి ఒకుహర ను చిత్తుగా ఓడించి ప్రీ-క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టి ద్వయం అదిరే ప్రదర్శనతో దూసుకెళ్లింది. అయితే.. ఫేవరెట్లుగా బరిలోకి దిగిన లక్ష్యసేన్, ప్రణయ్‌లు తీవ్రంగా నిరాశపరిచారు. పేలవ ప్రదర్శనతో ఇద్దరూ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు.ఈ మధ్యే మలేషియా, సింగపూర్ ఓపెన్‌లో విఫలమైన సింధు ఇండోనేషియా ఓపెన్‌లో చెలరేగుతోంది. తొలి రౌండ్‌లోనూ కఠినమైన ప్రత్యర్థిని ఓడించింది ఒలింపిక్ విజేత. జపాన్‌కు చెందిన నొజోమి ఒకుహరపై ఉత్కంఠ పోరులో 22-20, 21-23, 21-15తో గెలుపొందింది. నేను ఈమధ్య కాలంలో తొలి రౌండ్‌లోనే ఓడిపోతున్నా. సో.. ఇలాంటి ఉత్కంఠ మ్యాచుల్లో గెలుపొందడం నా ఆత్మవిశ్వాసాన్ని పెంచేది అని సింధు తెలిపింది. 16వ రౌండ్‌లో భారత షట్లర్ ఆరో సీడ్ పోర్న్‌పవే చౌచ్‌వాంగ్ (థాయ్‌లాండ్)తో తలపడనుంది.పురుషుల సింగిల్స్‌లో ప్రణయ్ తేలిపోయాడు. స్థానిక ఆటగాడు అల్వి ఫర్హాన్ ధాటికి చేతులెత్తేశాడు. అనంతరం జరిగిన డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ శెట్టిల జోడీ అదరగొట్టింది. ఇండోనేషియా జోడీ లియో రాలీ కర్నాండో, బగాస్ ని చిత్తు చేస్తూ ప్రీ- క్వార్టర్స్‌కు చేరుకుంది.








# నేను ఒక్క దాన్నే అందాలు ఆరబోయడం లేదు..

## అందరు చేస్తున్న పని ఇదే !



తెలంగాణవీణ, సినిమా : ఈ రోజుల్లో అందాల ముద్దుగుమ్మలు గ్లామర్ షో చేయడం మనం చూస్తూనే ఉన్నాం. సినిమా ఆఫర్స్ తగ్గిన సమయంలో నిత్యం అందాలు ఆరబోస్తూ రచ్చ చేస్తున్నారు. అయితే గ్లామర్ షో సమయంలో కొందరు దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఓ ముద్దుగుమ్మని దారుణంగా ట్రోల్ చేయడంతో ఆమె ఇచ్చిన సమాధానం అందరిని ఆశ్చర్యపరిచింది. నేను ఒక్క దానినే అందాలు ఆరబోయడం లేదు.. మిగతా హీరోయిన్స్ కూడా అదే చేస్తున్నారంటూ కామెంట్ చేసింది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకు ఆ హీరోయిన్ ఎవరని మీరు అనుకుంటున్నారా. ఆమె మరెవరో కాదు మలయాళం, తమిళం, తెలుగు చిత్రాల్లో నటిస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మాళవిక మీనన్. 2011లో మలయాళ సినిమా ద్వారా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఇప్పటివరకు 60పైనే సినిమాల్లో కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఈ భామ నటించిన రెండు మలయాళ చిత్రాలు తంకమణి , వన్స్ అపాన్ ఏ టైమ్ ఇన్ కొచ్చి విడుదలై మంచి గుర్తింపును తీసుకువచ్చాయి. వరుస సినిమా ఆఫర్స్‌తో ఫుల్ జోరులో ఉన్న ఈ ముద్దుగుమ్మ అందాల వడ్డింపులో ఏ మాత్రం కాంప్రమైజ్ కావడం లేదు. తరచు తన గ్లామర్ షోతో రచ్చ చేస్తూనే ఉంటుంది. అయితే దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్ చేశారు. అవకాశాల కోసమే మాళవిక అలా తన బాడీ చూపించుకుంటుందని కొందరు కామెంట్స్ చేశారు. దీని గురించి తాజాగా స్పందించిన మాళవిక మీనన్.. నేను ఎప్పుడు కూడా ఛాన్స్‌ల కోసం గ్లామర్ షో చేయలేదు. అయిన అందాలు చూపించడంలో తప్పేంటి. మలయాళ చిత్రాలలో ఎక్స్‌పోజ్ చేసే ఛాన్స్ ఉండదు. తెలుగు, తమిళ భాషలలోనే అలా నటించవచ్చు.

# ఎట్టకేలకి ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ డేట్ ఫిక్స్..

## థియేటర్స్‌లోకి ఎప్పుడు రానుంది అంటే..!

తెలంగాణవీణ, సినిమా : యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నుండి దాదాపు అరడజను చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీగా ఉన్నాయి. వాటిలో మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది రాజా సాబ్ చిత్రం ఒకటి. మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సమయంలో డిసెంబర్ 5 థియేటర్లకు రాబోతోందని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి ముందు డిసెంబర్ 12 అనే ప్రచారం జోరుగా జరిగాయి. కాని పుష్ప 2 ది రూల్ తేదీని తీసుకుని తెలివైన ఎత్తుగడ వేశారు. బ్లాక్ బస్టర్ టాక్ వస్తే సంక్రాంతి వరకు ఈ సినిమా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. లాంగ్ రన్‌లో 1500 కోట్లను దాటించవచ్చని ఈ ప్లాన్ వేసినట్టు తెలుస్తుందిరాజా సాబ్ మూవీలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ లు కథానాయికలుగా నటిస్తున్నారు. అప్పుడెప్పుడో ఈ చిత్రం నుంచి ప్రభాస్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా దీనికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్ర టీజర్, విడుదల తేదీని కూడా ప్రకటించారు. టీజర్‌ను జూన్ 16న ఉదయం 10 గంటల 52 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం అనివార్య కారణాల వలన షూటింగ్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఇంకా చివరి దశ షూటింగ్‌లోనే ఉండి పోయింది. ఫ్యాన్స్ సినిమాకి సంబంధించిన అప్‌డేట్ ఇవ్వండి అంటూ పదే పదే ఒత్తిడి తేవడంతో మేకర్స్ ఎట్టకేలకు ఈ మూవీ నుంచి అప్డేట్ ఇచ్చారు. సినిమా విడుదల తేదీతో పాటు టీజర్ రిలీజ్ డేట్ కూడా అనౌన్స్ చేశారు. దీంతో ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. ఇక ఈ చిత్రంలో సంజయ్ దత్, మురళి శర్మ, అనుపమ్ ఖేర్, రిద్ధి కుమార్ లు కీలక పాత్రలను పోషిస్తున్నారు. హార్రర్ కామెడీ జోనర్‌లో ఈ చిత్రం రూపుదిద్దుకుండగా తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. తాజాగా రిలీజ్ చేసిన అప్డేట్ న్యూస్‌ను సోషల్ మీడియాలో

# అందాలతో అదరగొట్టేస్తున్న అఖండ భామ..



తెలంగాణవీణ, సినిమా : అందాల భామ ప్రగ్య జైస్వాల్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదుకంచె సినిమాతో తెలుగుతెరకు పరిచయమయ్యింది ప్రగ్య జైస్వాల్ మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్న ప్రగ్యకు.. టాలీవుడ్ లో తిరుగులేదు అనుకున్నారు కానీ, ప్రగ్యకు అవకాశాలు వచ్చాయి కానీ, విజయాలు మాత్రం దక్కలేదు. కొన్ని సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గా, స్పెషల్ సాంగ్స్ చేస్తూ గడిపేసిన ప్రగ్యకు అఖండ మంచి బ్రేక్ ఇచ్చింది.ప్రస్తుతం బాలీవుడ్ లో పాగా వేయడానికి ప్రయత్నాలు చేస్తున్న ప్రగ్య.. సోషల్ మీడియాలో కూడా అందాలను ఆరబోస్తూ అభిమానులకు దగ్గరగా ఉంటుంది.నిత్యం హాట్ హాట్ ఫొటోస్ ను షేర్ చేస్తూ సోషల్ మీడియాను షేక్ చేస్తున్న ప్రగ్య.. మరోసారి తన కొత్త ఫొటోస్ తో హీటెక్కించింది.




# అంచనాలు పెంచిన రానా నాయుడు సీజన్ 2 ట్రైలర్..

తెలంగాణవీణ, సినిమా : దగ్గుబాటి వెంకటేష్, రానా ప్రధాన పాత్రలలో రూపొందిన వెబ్ సిరీస్ రానా నాయుడు ఎంత పెద్ద సక్సెస్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు రానా నాయుడు సీజన్ 2 కోసం ఫ్యాన్స్ అందరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో రానా నాయుడు సీజన్ 2కి సంబంధించిన ట్రైలర్ విడుదలైంది. ఇందులో వినోదం, థ్రిల్లింగ్ అంశాలు అంచనాలని పెంచేశాయి. 'రానా నాయుడు సీజన్ 2'లో నాగ నాయుడుగా వెంకటేష్ దగ్గుబాటి సందడి చేయనున్నారు. వెంకటేష్, నాగ నాయుడుకి చాలా తేడా ఉంటుంది. నాగ నాయుడు స్వార్థపరుడు, నియమాలను ఉల్లంఘిస్తుంటాడు. కానీ నిజ జీవితంలో వెంకటేష్ మాత్రం ఇలాంటి వాటన్నంటికీ దూరంగా ఉంటారు.రానా నాయుడు సీజన్ 2 మొత్తం యాక్షన్, డ్రామాతో నిండి ఉంటుంది. నాగ నాయుడు 2.0 పూర్తి స్థాయి ధమాకాను సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాడు. రానా నాయుడు సీజన్ 2 జూన్ 13 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న నేపథ్యంలో కొద్ది సేపటి క్రితం ట్రైలర్ విడుదల చేశారు.తొలి పార్ట్‌లో కాస్త బోల్డ్ కంటెంట్ ఉందని విమర్శలు వచ్చిన నేపథ్యంలో సీక్వెల్‌లో కాస్త దానిని తగ్గించారు. ఇది అమెరికర్ క్రైమ్ డ్రామా సిరీస్ రే డోనోవన్ ఆధారంగా రూపొందించబడింది. గత ఏడాది విడుదలైన రానా నాయుడు సిరీస్‌కి సీక్వెల్‌గా దీనిని రూపొందించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషలలో ఇది విడుదల కానుంది. ఈ క్రేజీ సిరీస్‌ని కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ వర్మ, అభయ్ చోప్రా తెరకెక్కిస్తుండగా, సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ మీడియా నిర్మిస్తుంది. అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి కర్బంద, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినోమోరియా
తదతరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. రియల్ లైఫ్ లో బాబాయి అబ్బాయిలైన వెంకటేష్, రానాలు తొలిసారి 'కృష్ణం వందే జగద్గురుం' సినిమాలో ఓ పాటలో కలిసి ఆడిపాడారు. ఆ తర్వాత సినిమా కోసం కాకుండా.. 'రానా నాయుడు' వెబ్ సిరీస్ లో ఈ బాబాయి అబ్బాయిలు తండ్రి తనయులుగా నటించి దగ్గుబాటి అభిమానులను అలరించారు.

Published and printed by ulloju Srinivas on behlf of Veena publications printed at telangana Veena plot no.204 Maitri apartments.opp BSNL office ECIL kapra,med responsible for selection of news under the prb act, phone number 040 35668720 rni reg no.teltel/2280 reproduction in whole or in part without written